

మిగతా 2లో

## సోమశిల నుంచి శ్రీ శైలానికి లాంచి యాత్ర ప్రారంభం




# ప్రజాజ్యోతి

# మహబూబ్‌నగర్

నాగర్‌కర్నూల్ వనపర్తి జోగులాంబ నారాయణపేట

సోమవారం 10 నవంబర్ 2025 | పేజీలు : 10






మిగతా 2లో

# ప్రభుత్వ భూములు కార్పొరేట్ వ్యక్తుల చేతుల్లో

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్

## "తాటికొండ హెచ్.ఎమ్ పోస్టు - ఖాళీ కాదు 'కలిసొచ్చిన' ఖాతా..!"



జిల్లాలో తాటికొండ పాఠశాల హెడ్‌మాస్టర్ పోస్టు ఖాళీ అని చెప్పడానికి డీఈఓ కార్యాలయానికి ఉన్న ఉత్సాహం చూస్తే, ఇది నిజంగా ఖాళీనా లేక "ముందే నింపేసిన ఖాళీనా?" అనే ప్రశ్న ప్రజల్లో వినిపిస్తోంది.27 అక్టోబర్ 2025 వ తేదీతో, భూత్పూర్ మండల విద్యా అధికారిణి ఉషారాణి పంపిన లేఖలో స్పష్టంగా "పి ఎస్ తాటి కొండ ఎం పీ స్కూల్ - ఎల్ ఎఫ్ ఎల్ పోస్ట్ వెకెంట్ " అని రాసి ఉంది. కానీ ఈ "వేకెంట్" పదం వెనుక దాగిన వున్న లాబీ సీన్ గురించి అందరికీ తెలుసు.

పదవులు ఖాళీ అవగానే నిబంధనలు కాదు, నెపోటిజం నిబంధనలు ముందుగా అమల్లోకి వస్తున్నాయి.ఏపూరి ప్రవీణ్ కుమార్ గారి డీఈఓ కార్యాలయంలో "పనికన్నా పరిచయం" ఎక్కువ పనిచేస్తోందన్నది ఉపాధ్యాయ వర్గాల్లో స్పష్టంగా వినిపిస్తోంది. కలీం సర్ లాంటి అర్హులు ఏళ్లుగా ప్రమోషన్ కోసం ఎదురుచూస్తుంటే, డీఈఓ సిబ్బంది మాత్రం "మనవాళ్ల" కోసం పోస్టులు ఫ్రీజ్ చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

మిగతా 2లో

## కురుమూర్తి జాతరలో

# కిక్కే కిక్కు

?పేరుకే అబ్కారి కంట్రోల్ రూమ్........

?అబ్కారి అధికారుల కనుసన్నల్లో మద్యం అమ్మకాలు

?దేవాలయం పవిత్రత కాపాడని ఎండోమెంట్, అబ్కారి అధికారులు...



పేదల తిరుపతిగా పేరుగాంచిన కురుమూర్తి స్వామి జాతరలో మద్యం ఏరులై పారుతుంది. అబ్కారి శాఖ అధికారుల కనుసన్నల్లో మద్యం అమ్మకాలు జరుగుతున్నట్లు తెలిసింది. అబ్కారి శాఖ కంట్రోల్ రూమ్ లో మహబూబ్నగర్ ఎక్సైజ్ సిఐ, కొంతమంది కానిస్టేబుల్ లను నియమించారు. జాతర పరిసరాలలో పర్యవేక్షణ చేస్తూ మద్యం అమ్మకాలను నిషేధించాల్సిన అధికారులు ఎలాంటి పర్యవేక్షణ చేయకుండా కంట్రోల్ రూమ్ షెడ్డులో నిద్రిస్తున్నారు.

మిగతా 2లో

## సోమశిల నుంచి శ్రీశైలానికి లాంచి యాత్ర ప్రారంభం

**నగర్ కర్నూల్: నవంబర్ 09ప్రజా జ్యోతి** కృష్ణా నదిలో నల్లమల అందాలను చూసేందుకు నాగర్కర్నూల్ సోమశిల నుంచి శ్రీశైలానికి లాంచీ యాత్ర పున:ప్రారంభమైంది. మంగళ,గురు, శనివారాలలో భక్తులు సోమేశ్వరుడిని దర్శనం అనంతరం ఉదయం 9:00 గంటలకు లాంచీ బయలు దేరుతుందని మల్లన్న దర్శనం తర్వాత తిరుగు ప్రయాణం ఉంటుందని యాత్రికులకు నిర్వాహకులు భోజనతో స్నాక్స్ అందింస్తారని, వన్ సైడ్ జర్నీకి పెద్దలకు 2000, పిల్లలకు1600 రూపాయలు వివరాలకు https://tgtdc.in లోచూడాలని నిర్వాహకులు తెలిపారు.

## పిఏసిఏస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**గండీడ్ నవంబర్ 09 (ప్రజా జ్యోతి)** గండీడ్,బల్సుర్ గొండ,ఆశి రెడ్డిపల్లి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఏసిఏస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ ఏర్పాటు కొనుగోలు కేంద్రాలలోని అమ్ముకోవాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరతో పాటు క్వింటాలకు 500 రూపాయల బోనస్ అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఏస్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి,గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, రామచంద్రారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆశన్న, ఏపీఎం రజిత, సీఈవో శీలం ఆశన్న,ఖాజా, ఏఈఓ వరలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

## ఈనెల 11నుంచి 18వరకు ఎంజెపి గురుకులలో జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్...

**కల్వకుర్తి నవంబర్ 09( ప్రజా జ్యోతి):** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల బీసీ గురుకుల పాఠశాలలో ఈనెల 11 నుంచి 18 వరకు జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ నాగమణి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ లో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన గురుకుల పాఠశాలల విద్యార్థినిలు పాల్గొంటారని ఆమె తెలిపారు.

## "తాటికొండ హెచ్.ఎమ్ పోస్టు - ఖాళీ కాదు 'కలిసొచ్చిన' ఖాతా..!"

**మహబూబ్ నగర్ నవంబర్ 09 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ఒక పక్క నాణ్యతా విద్య అంటూ సమావేశాలు, మరోపక్క నైతికత లేని నియామకాలు - ఇవి జిల్లా విద్యాశాఖలో కొత్త పాఠ్యాంశాలలా మారిపోయాయి. ఉపాధ్యాయులు వ్యంగ్యంగా "తాటికొండ హెడ్మాస్టర్ పోస్టు ఖాళీ కాదు సర్, అది ఎవరో బంధువు చేరేవరకు 'బ్లాక్' లో ఉంది" అంటున్నారు. డీఈఓ కార్యాలయం తమ "ప్రవీణత" చూపించేది విద్యలో కాదు, "తాను అనుకున్నా వారి వైపు చూడడంలో" అని గురువుల వ్యాఖ్యలు కడుపుబ్బా నవ్విస్తూనే కలవరపెడుతున్నాయి. తాటికొండ హెచ్.ఎమ్ పోస్టు నిజంగా ఖాళీనా, లేక అధికార బంధుత్వం కోసం ఖాళీగా ఉంచారా అన్నది పరిశీలించాల్సిన సమయం వచ్చింది. విద్యా శాఖలో బంధుప్రీతి అనే పదం పాఠ్యపుస్తకంలో కాదు, ప్రతీ ప్రమోషన్ ఫైలులో రాసి ఉంది అన్నది ఈ లేఖ మరొకసారి నిరూపించింది.

# ప్రభుత్వ భూములు కార్పొరేట్ వ్యక్తుల చేతుల్లో








**కొల్లాపూర్ నవంబర్ 9 ప్రజా జ్యోతి** కొల్లాపూర్ మండలం ఎల్లూరు శివారు నల్లమల్ల రిజర్వ్ ఫారెస్టు దగ్గర్లో ఉన్నటువంటి భూమి సర్వే నెంబరు 359, 360, 364, 365 మొత్తం 45 ఎకరాల భూమిని కొంతమంది వ్యక్తులు కబ్జార్ చేశారు అని స్థానిక ప్రజల ఆరోపణలు ఇక్కడ ఉన్నటువంటి భూమిని జెసిబి లతో గుట్టలను తోలుస్తూ లక్షలాది చెట్లను అక్రమంగా తొలగించి ఫారెస్ట్ గట్టుగా ఉన్న భూమిని వ్యవసాయ భూమిగా మార్చారు. ఎటువంటి ఆనవాలు లేకుండా భూమి స్వభావాన్ని మార్చి లెవలింగ్ ఫినిషింగ్ చేసి చుట్టూ కంచె పక్కడ బందిగా చేశారు, ఆదివారము రోజు మోకాపైకి భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ సందర్శించి నాగర్ కర్నూలు జిల్లా సమితి ఆధ్వర్యంలో ఫారెస్ట్ భూమిని పరిశీలన చేశారు ప్రధానంగా ఈ భూమి 1995- 96 వరకు సీలింగ్ భూమి సర్కారు భూమి అని రెవిన్యూ రికార్డులలో స్పష్టంగా ఉంది. కానీ ఈ మధ్యకాలంలో 2009- 2010 సంవత్సరాలకు మధ్యలో జటప్రోలు రాజా ఆదిత్య లక్ష్మణరావు సోదరి సుధారాణి పేరు పైన పట్టా పొందారు రెవెన్యూ రికార్డులో ఉన్నది మళ్లీ ఇట్టి భూమిని హైదరాబాదుకు చెందిన ప్రముఖ ఫార్మా కంపెనీ కి చెందినవారు కొనుగోలు చేశారని ఇక్కడ స్థానిక ప్రజల సమాచారం ఉంది. రెవెన్యూ అధికారులు సీలింగ్ భూమి ఏ విధంగా పట్టాభూమి అయిందో సమాధానం చెప్పాలి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏ%శీ% బాలనరసింహం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్టాలను అన్నింటిని పక్కన పెట్టేసి ఇక్కడ భూమిని హైదరాబాదుకు చెందిన వ్యక్తులు ఇష్టానుసారంగా జెసిబి లతో టిప్పర్లతో మట్టిని కొట్టుకుంటూ ఫినిషింగ్ చేస్తుంటే స్థానిక రెవెన్యూ అధికారులు. ఫారెస్ట్ అధికారులు. కళ్ళు మూసుకున్నారా లేక కళ్లకు కనబడతలేదా ఇంత అక్రమ భూమిని సాగు చేస్తుంటే గతంగా ఇక్కడ జరుగుతుంటే చూసి చూడనట్టు ఫారెస్ట్ అధికారులే మౌనం అంగీకరించారా అడవిని నాశనం చేస్తుంటే ఫారెస్ట్ అధికారులు అడ్డుకునే పరిస్థితి లేదా జరుగుతున్న పనులను అడ్డుకోవాలి ఎందుకు అడ్డుకోవడం లేదు ఫారెస్ట్ అధికారుల పై ధ్వజమెత్తారు. ఇక్కడ చెట్లు పీకాలన్న భూమి స్వభావాన్ని మార్చాలన్న వాల్టా చట్టం ప్రకారంగా అనుమతి తీసుకోవాలి అలాంటిది ఏదీ చేయకుండా వాళ్ళ ఇష్టం సారంగా ఇక్కడ చుట్టూ ఫినిషింగ్ చేశారు ఈ విధంగా చేయాలి అంటే ఫారెస్ట్ అధికారులు రెవిన్యూ అధికారులు సంయుక్తంగా సర్వే చేసి హద్దులు ఏర్పరచాలి ఫారెస్ట్ రెవెన్యూ చట్టాలలో పర్మిషన్తో పనులు జరగాలి. అనంతరం నాగర్ కర్నూలు జిల్లాలో 82,000 ఎకరాల భూములు ఫారెస్ట్ రెవిన్యూ అధికారుల మధ్య నలుగుతున్నాయి ఇప్పటివరకు ఎటువంటి పరిష్కారం కాలేదు ఇట్టి భూములకు మాత్రం కొనుగోలు చేసి భూమికి చుట్టూ ఫినిషింగ్ చేసేయడం వీళ్లకు పర్మిషన్ ఎవరు ఇచ్చారు అని రాష్ట్ర ప్రభుత్వంపై మొండిపడ్డారు. అదేవిధంగా పక్కన 5 ఎకరాల ఫారెస్టు భూములను చెట్లను కొట్టివేయడం దాన్ని కూడా ఆక్రమించుకుంటే ఫారెస్ట్ అధికారులు ఇది మాది అని అబ్జెక్షన్ చేయడం కానీ చెట్లను కొట్టేస్తే ఫారెస్ట్ అధికారులు చట్టపరంగా ఎటువంటి యాక్షన్ తీసుకున్నారని ఫారెస్ట్ అధికారులపై ధ్వజమెత్తారు, ఫారెస్ట్ అధికారులు చెప్పవలసిన బాధ్యత ఇట్టి విషయాన్ని తక్షణమే జిల్లా అధికార యంత్రాంగం ఈ భూముల పైన సమగ్ర విచారణ జరిపి ఈ పట్టాలను క్యాన్సల్ చేయాలని కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు తక్షణమే దీనిపై స్పందించి ఈ భూములపైన సమగ్రమైన విచారణ జరపాలని సిపిఐ పార్టీ తరపున కోరుతున్నాం మంత్రి స్పందించకపోతే ఈ యొక్క అక్రమాలను వారు మౌనంగా అర్ధాంగికారం చెప్పినరని భావించాల్సి వస్తుంది. తక్షణమే స్పందించి దీనిపైన విచారణ జరిపించాలని కమ్యూనిస్టు పార్టీ అధికార యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు ఇక్కడ జరిగినటువంటి అవకత ఒకలన్నింటినీ ఫారెస్ట్ అధికారులు రెవెన్యూ అధికారులు స్పందించకపోతే కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన రాస్తారోకలు కార్యక్రమాలు చేపడతామని ఫారెస్ట్ అధికారులు రెవెన్యూ అధికారులపై ధ్వజమెత్తారు. ఫారెస్ట్ అధికారులు రెవెన్యూ అధికారులు స్పందించని ఎడల కోర్టుకు పోతాం గ్రీన్ ట్రిబ్యునల్ కు వ్యతిరేకంగా పని జరుగుతుందని కోర్టులను ఆశ్రమిస్తాం ఒక భూమి స్వభావం మారాలంటే దానికి అనేక పరిధులు చట్టాలు ఉన్నాయని ఏది లేకుండా ఇక్కడ భూమిని చదును చేయడం జరిగింది కాబట్టి స్థానికంగా ఉన్న అధికారులు తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని కమ్యూనిస్టు పార్టీ తరపున డిమాండ్. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు టి నరసింహ కేఏసయ్య ఆరు ఇంద్రమ్మ కొల్లాపూర్ మండల కార్యదర్శి తుమ్మల శివుడు జిల్లా సమితి సభ్యులు కురుమయ్య శివశంకర్ ఏ ఐ వై ఎఫ్ జిల్లా నాయకులు శివకృష్ణ మండల నాయకులు జంగం శివుడు కృష్ణ వెంకటస్వామి రామకృష్ణ శివ తదితరులు పాల్గొన్నారు.

# కురుమూర్తి జాతరలో కిక్కే కిక్కు

**అడ్డాకుల. నవంబర్ 09 (ప్రజా జ్యోతి)** జాతరలో ఏర్పాటుచేసిన అబ్కారి శాఖ కంట్రోల్ రూమ్ లో " జాతర పరిసరాలలో మద్యం సేవించరాదు... స్వామివారి సన్నిధానంలో పవిత్రతను కాపాడుదాం... " అంటూ బ్యానర్లను కట్టారు. కంట్రోల్ రూమ్ ముందు బ్యానర్లు.... వెనకాల మద్యం అమ్మకాలు యదేచ్ఛగా జరుగుతున్నాయి. చిన్న చింతకుంట మండల కేంద్రంలోని వెంకటస్వామి వైన్స్ నుండి జాతరలో బెల్ట్ షాపులు ఏర్పాటు చేశారు. వైన్సులో అమ్మే ధర కంటే రెట్టింపు ధరతో మధ్యాన్ని విక్రయిస్తున్నారు. జాతరలో మద్యం అమ్మకాలను నిషేదించాల్సిన అధికారులే మద్యం వ్యాపారులను ప్రోత్సహించి దేవాలయం పవిత్రతను మంట గలుపుతున్నారని భక్తులు విమర్శిస్తున్నారు. భగవంతుని దర్శనానికి వచ్చే భక్తులకు, మహిళలను, కొంత మంది తాగుబోతులు జాతరలో మద్యం సేవించి అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. రాత్రి సమయంలో మద్యం సేవించిన యువకులు గొడవలు సృష్టిస్తున్నారు. జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా చూడాల్సిన అధికారులు తమకేమి తెలియదన్నట్లు చూస్తూ ఉంటున్నారు. ఇప్పటికైనా ఎండోమెంట్, ఎక్సైజ్, శాఖ అధికారులు జాతరలో అక్రమ మద్యం అమ్మకాలను నిషేధించి కురుమూర్తి స్వామి పవిత్రతను కాపాడాలని భక్తులు కోరుకుంటున్నారు.

## ఆవుల వారి వివాహ రిసెప్షన్ మహోత్సవానికి హాజరైన కొప్పునూరు గ్రామ బిజెపి, బిఆర్ఎస్ నాయకులు



**చిన్నంబావి నవంబర్ 9 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండల పరిధిలోని మియాపూర్ గ్రామనికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పద్మమ్మ సుధాకర్ రెడ్డి ఆహ్వానం మేరకు వారి పుత్రిక శివాని వెడ్స్ ఆదర్శ కుమార్ రెడ్డి గార్ల వివాహ రిసెప్షన్ కు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించడం జరిగినది. ఈ యొక్క వివాహ రిసెప్షన్ కు హాజరైన వారిలో తగరం వకీల్ బాలకిష్టయ్య, తగరం నాగరాజు, తగరం హిట్లర్ నరసింహ, తగరం ఉగ్ర నరసింహ, తగరం మద్దిలేటి, మరియు బిఆర్ఎస్ నాయకులు వడ్డేమాన్ శాలయ్య, తదితరులు పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది.

## నూతన ఎస్సైని ఘనంగా సన్మానం చేసిన బీఆర్ఎస్ నాయకులు



**చిన్నంబావి నవంబర్ 9 (ప్రజాజ్యోతి) రిపోర్టర్** చిన్నంబావి మండల పోలిస్ స్టేషన్ కీ నూతనంగా సబ్ ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్బంగా ఆదివారం వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎస్సై నాగరాజు కు శాలువాతో సత్కరించి మర్యాద పూర్వకంగా కలిసి న చిన్న మారుర్ గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్సై నాగరాజు మాట్లాడుతూ గ్రామ గ్రామంలోన ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలపై గ్రామ పెద్దలు ప్రత్యేక శ్రద్ధ వహించి పోలీసు వారికి సహకరించాలని కోరారు. గ్రామంలోన గ్రామ పెద్దలు మొత్తం ఐకమత్యంతో గ్రామంలో ఉన్న యువత దురాలవాట్లకు బానిస కాకుండా మంచిగా చదువుకొని విద్యాభ్యాసంలో ముందుకు రావాలని తెలియజేశారు. బైకులు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ప్రతి ఒక్కరు లైసెన్సు కలిగి ఉండాలని సూచించారు. గ్రామ పెద్దలందరూ పోలీసు వారికి సహకరించాలని మరియు గ్రామంలోన సీసీ కెమెరాలు ఏర్పాటు కూడా సహకరించాలని గ్రామ ప్రజలందరికీ కృషితోనే గ్రామం సస్యశ్యామలం అవ్వడానికి సాధ్యమవుతుందని గ్రామంలోని ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉంటాయని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ మద్దిలేటి, మాజీ ఉపసర్పంచ్ బాలపీరు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శివారెడ్డి, గుండ వెంకటస్వామి, పింజారి హుస్సేన్ పీరు, గొల్ల బాలరాజు, తీగలపల్లి భాస్కర్ రెడ్డి, బోయ శంకర్ నాయుడు, బత్తుల బీచుపల్లి యాదవ్, మద్దూరి రాజు, ప్రజాసాక్షి రిపోర్టర్ చారకొండ బాబు, గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# న్యాయ సేవలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగిఉండాలి

## డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య



**నగర్ కర్నూల్ : నవంబర్ 09ప్రజా జ్యోతి** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ చైర్మన్ మరియు సెక్రటరీ ఆదేశాల మేరకు ఆదివారం తాడూరు కే.జీ.బీ.వీ లో లీగల్ సర్వీసెస్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య హాజరై మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 9న,లీగల్ సర్వీసెస్ డే ను జరుపుకుంటామని అన్నారు.ఈ లీగల్ సర్వీసెస్ డే యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజలకు ఆర్టికల్ 39%ఖ% ప్రకారం ఉచిత న్యాయ సహాయం అందించడమని ప్రతి ఒక్కరు న్యాయ విషయాల పట్ల కనీస అవగాహన కలిగి ఉండాలని, న్యాయ సహాయం అందించడానికి నేషనల్ లెవెల్ లో నాల్సా, రాష్ట్రస్థాయిలో స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ,జిల్లాస్థాయిలో డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మరియు మండల స్థాయిలో మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీలు ఏర్పాటు చేయబడ్డాయని ఎవరైనా ప్రజలు వారికి న్యాయ సహాయం అవసరం అయినట్లయితే పైన పేర్కొనబడిన వాటిలో ఏదో ఒక సంస్థ ద్వారా న్యాయ సహాయం పొందవచ్చని, ఉచిత న్యాయ సలహాలు కావాలనుకునేవారు 15100 నెంబర్ కు ఫోన్ చేసి ఉచిత న్యాయ సహాయం పొందగలరని అన్నారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయ, ఉపాధ్యాయినీలు, విద్యార్థినిలు ల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాల పై అవగాహన: మద్దూరు ఎస్సై విజయ్ కుమార్

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్09:** మద్దూరు టౌన్ లో ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు,వాహన పత్రాలు, హెల్మెట్ వినియోగం,మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని సూచిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ... ప్రజల ప్రాణ భద్రత మనందరి బాధ్యత అని ఆటో డ్రైవర్లు ఎల్లప్పుడూ జాగ్రత్తగా వాహనాలు నడపాలనీ చిన్న పాటి నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారితీస్తుంది అని తెలిపారు.అదేవిధంగా ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను, విద్యార్థులను, కూలీలను ఎక్కించికోరాదని అలాగే ప్రయాణికులతో మర్యాదపూర్వక ప్రవర్తన,చట్ట ఉల్లంఘనలకు పాల్పడరాదని సూచించారు. రాష్ డ్రైవింగ్ చేయరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదు, ఆటో డ్రైవర్లు యూనిఫామ్ ధరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



# నల్లకుంట శివాలయం గుడి పునర్నిర్మాణానికి విరాళం




**గద్వాల నవంబర్ 09(ప్రజా జ్యోతి ప్రతినిధి)** :జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం నందు గద్వాల పట్టణంలో నల్లకుంట శివాలయం గుడి పునర్నిర్మాణము రాతి కట్టకంతో కొనసాగుతున్నది.ఇట్టి నిర్మాణం కొరకు విరాళాల సేకరణలో భాగంగా ఆదివారం విరాళాన్ని లింగం బాయ్ కాలనీ గద్వాల పారిశ్రామికవేత్త మేక సోంపల్లి ప్రభాకర్ రెడ్డి రూ. 3,51,116లు చందాగా ఇచ్చారు.శివాలయం గుడి నిర్మాణము ముఖద్వారము నందు నాలుగు స్తంభాలలో ఒక స్తంభంను దాత ప్రభాకర్ రెడ్డి ఒక స్తంభము చేయిస్తానని చెప్పారు.విరాళం మొత్తం మూడు లక్షల 51 వేల 116 రూపాయలు ప్రభాకర్ రెడ్డి దంపతులు సహృదయంతో మనస్ఫూర్తిగా చందా రాయడం జరిగినది.విరాళం దాతకు, వారి కుటుంబ సభ్యులకు ఆ శివుని కృప ఆ కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని ఆ భగవంతుని కోరుతూ,ప్రభాకర్ రెడ్డి దంపతులకు కుటుంబానికి నల్లకుంట శివాలయం కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేసారు.ఈ యొక్క విరాళాలు సేకరణలో పాల్గొన్న నల్లకుంట శివాలయ కమిటీ సభ్యులు.శివాలయ కమిటీ చైర్మన్ పులిపాటి వెంకటేష్,ఉపాధ్యక్షులు వెంకట్ రాములు,గుమ్మడం గోపాల్ నల్లారెడ్డి,పరమాల రామ్ రెడ్డి,కార్యదర్శి సోనీ వెంకటేష్, బాలాజీ, అల్లంపల్లి వెంకటేష్,రాజు,వాల్మీకి కురువ భాస్కర్ ఈ యొక్క విరాళ సేకరణలో పాల్గొనడం జరిగినది.ఇంకా ఎవరైనా శివాలయం గుడి పునర్నిర్మాణం కొరకు దాతలు సహకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## ఎల్.ఐ.సి. ఏజెంట్ కొమ్ము గోని రవీందర్ గౌడ్ కి ఘన సన్మానం...



వెల్దండ( ప్రజా జ్యోతి) నవంబర్ 9: వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామంలో ఎల్ఐసి ఏజెంట గా కొమ్ము గోని రవీందర్ గౌడ్ తన పరిధిలోని ప్రజలను స్కీముల పట్ల చైతన్య పరుస్తూ ప్రత్యేక ప్రతిభను కనబరిచినందుకుగాను కొమ్ము గోని అలివేలు రవీందర్ గౌడ్ దంపతులను ఎల్ఐసి ఎస్.డి.ఎం. సంధ్యారాణి ఘనంగా సన్మానించారు. సంధ్యారాణి మాట్లాడుతూ, ఎల్ఐసి గవర్నమెంట్ సంస్థ సేవింగ్స్ తోపాటు రిస్కు కవరేజ్ ఉంటుంది భీమ గ్రోమ్, భీమస్కూల్ స్కీములను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి బ్రాంచ్ మేనేజర్ భాస్కర్ రెడ్డి, ఏబీఎం రాజ బాబు, ఎస్ ఓ బి ఎం రాజు, గణపతి, నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వివాహ రిసెప్షన్ మహోత్సవానికి హాజరైన బిఆర్ఎస్ నాయకులు



చిన్నంబావి నవంబర్ 9 (ప్రజాజ్యోతి) చిన్నంబావి మండల పరిధిలోని మియాపూర్ గ్రామనికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పద్మమ్మ సుధాకర్ రెడ్డి ఆహ్వానం మేరకు వారి కుమార్తె శివాని– ఆదర్శ కుమార్ రెడ్డి ల వివాహా రిసెప్షన్ కు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించడం జరిగినది. ఈ యొక్క వివాహా రిసెప్షన్ కు హాజరైన వారిలో సింగిల్ విండో డైరెక్టర్ దేగ శేఖర్ యాదవ్. తగరం కురుమయ్య మాజీ ఉపసర్పంచ్, ఉలుపాల మహేశ్వర్ రెడ్డి, జె వి కె నాయుడు , ఏ భాస్కర్‌రెడ్డి, టి గోపాలకృష్ణ, టి కురుమయ్య, తదితరులు పాల్గొని వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది.

## నేడు పాలెం వెంకన్న దేవాలయంలో కోటిదీపోత్సవం



నగర్ కర్నూల్ : నవంబర్ 09ప్రజా జ్యోతి బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ అలవేల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో నేడు (సోమవారం)కార్తీక మాసం సందర్భంగా సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 10:00 గంటల వరకు కార్తీకమాస కోటి దీపోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ మనుసాని విష్ణుమూర్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.దీపాలు వెలిగించుటకు భక్తులకు సంబంధిత పూజా సామాగ్రిని ఆలయ ఆవరణలో దాతలు ఉచితంగా అందజేస్తారని ఆయన తెలిపారు. కార్తీక మాస విశిష్టతనుఆధ్యాత్మిక ప్రవచనకర్త కుడుముల రవీంద్రనాథ్ ఉపన్యాసం ఉన్నట్లు వారు తెలిపారు.ఈ ప్రాంత భక్తులు,మహిళలు భక్తిశ్రద్ధలతో అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇష్టరాజ్యమా

గండీడ్ నవంబర్ 09 (ప్రజా జ్యోతి)

ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులే కొనుగోలు కేంద్రాల ను ప్రారంభిస్తే సరిపోదు అన్ని పార్టీల నాయకులు రైతుల సమక్షంలో జరగాలి,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేతగాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడం చేతకాక జనంతో చీవాట్లు తింటున్నది చూస్తున్న గండీడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అది చాలదు అన్నట్లు ఒక అడుగు ముందుకేసి మండలంలో కొన్నిచోట్ల వడ్ల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేస్తున్నట్లు వడ్లు రాష్ట్ర ప్రభుత్వమే కొంటున్నట్లు రైతులకు తామే అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు మరి ఈసారి సన్నవడ్లకు రూ.500/- బోనస్ ఇస్తున్నట్లు బడాయిలు కొడుతూ పోటోలకు పోజులిస్తున్నారు. వారు చేసేదంత ఉట్టుట్టి



ప్రచారం మాత్రమే, అది ఉత్తుత్త ప్రచారం కాకుంటే పోయినసారి యాసంగి పంటల కాలంలో సన్న వడ్లు అమ్ముకొనిన రైతులకు ఇప్పటికైన బోనస్ డబ్బులు ఇప్పించాలి. ఈ రాష్ట్ర ప్రభుత్వం వడ్లు కొనదు, కేంద్ర ప్రభుత్వ సంస్థ ఇస్తున్న డబ్బులతో రాష్ట్ర ప్రభుత్వం వ్యాపారం చేస్తున్నది. రైతుల సౌకర్యార్థం కేంద్ర ప్రభుత్వం అన్నివిధాల సౌకర్యాలు (బస్తాలు,సుతిలి, దబుదం, హమాలి, కమీషన్ మరియు రవాణా సౌకర్యం) కల్పిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అవన్ని రైతుల చేతనే భరింపజేయడం సిగ్గుచేటు. ఈ నాయకులు చేతనైతే రైతులకు హమాలీ డబ్బులు ఇప్పించి రైతులను ఆదుకోవాలి. ఇవన్నీ విషయాలు తెలిసిన అధికారులు కూడా రైతులకు కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం ఎఫ్సీఐ కల్పిస్తున్న సౌకర్యాలను రైతులకు అందించాలి కానీ రాజకీయ నాయకులు అధికారులు అందరూ కలిసి రైతుల నోట్లో మట్టి కొట్టడం బాధాకరంగా ఉందని బిజెపి సీనియర్ నాయకులు ఏవి రాములు అన్నారు

# అగ్నికి ఆహుతైన..ఫార్చునర్ కార్ డ్రైవర్

### చాకచక్యంతో బయటపడ్డ ఆరుగురు కుటుంబ సభ్యులు

### ఈ ఘటన జాతీయ రహదారి హైదరాబాద్ -శ్రీశైలం వద్ద చోటు చేసుకుంది

నాగర్‌కర్నూల్ నవంబర్ 9( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని జాతీయ రహదారి ఎన్ హెచ్ 765 శ్రీశైలం–హైదరాబాద్ కిష్టగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో.. శ్రీశైలం నుంచి హైదరాబాద్ చిక్కడపల్లికి చెందిన ఆకుల ప్రణవ్ కుమార్, టొయోటో ఫార్చునర్ కార్ నెంబర్ ఏపీ జీరో నైన్ బి ఎక్స్ 28 28 కారులో వెళు



తుండగా కారు నుంచి షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగిన సంఘటన శనివారం రోజు రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై వివరాల మేరకు ఇలా ఉన్నాయి విషయం తెలుసుకున్న ఎస్సై కే జయన్న తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని, అగ్ని ప్రమాదానికి సంబంధించి అన్నీ కోణాల్లో దర్యాప్తు నిర్వహించి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ కే జయన్న మాట్లాడుతూ శ్రీశైల మల్లన్న దర్శనం అనంతరం శ్రీశైలం నుంచి హైదరాబాద్ చిక్కడపల్లి తిరుగు ప్రయాణంలో,ఫార్చునర్ కారులో ఆకస్మిక మంటలు చెలరేగి కార్ పూర్తిగా దగ్ధమైంది అన్నారు. కాగా డ్రైవర్ చాకచక్యంతో చిక్కడపల్లి కి చెందిన ఆకుల ప్రణవ్ కుమార్ భార్యతో పాటు సిస్టర్ పిల్లలు జయశ్రీ,తేజశ్రీ, శ్రీవల్లి వన్గామి అందరూ సురక్షితంగా బయటపడ్డారని ఈగల పెంట ఎస్సై కే జయన్న పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను వెల్లడిస్తామని ఎస్సై వివరించారు.అగ్ని ప్రమాదంలో కుటుంబ సభ్యులందరూ సురక్షితంగా బయటపడడం వల్ల ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# సిపిఐ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్ము భరత్



నాగర్ కర్నూల్ : నవంబర్ 09ప్రజా జ్యోతి సిపిఐ పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు అయిన సందర్భంగా 100 సంవత్సరాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని దేశ రాష్ట్ర పార్టీలు పిలుపునిచ్చాయని సి.పి.ఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కొమ్ము భరత్ అన్నారు. ఆదివారం తాదూరు మండలం అంతారం గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి అనంతరం సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా భారత్ మాట్లాడుతూ భారతదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఏర్పడి 100 సంవత్సరాలు అవుతున్నందున పెద్ద ఎత్తున ప్రజలను చైతన్యం చేసే కార్యక్రమాలు, సమావేశాలు,ర్యాలీలలు,సదస్సులు,సెమినార్లు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గదర్ ఉద్యమంలో సిపిఐ ప్రముఖ పాత్ర వహించిందని,అశ్విత నిర్మూలకు కెరియర్ రామస్వామి నారాయణ గురు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిబాపూలే నిర్వహించిన పోరాటాలలో కమ్యూనిస్టు పార్టీ పాల్గొన్నదని అన్నారు. ఆనాడు బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన సమరశీల ఉద్యమంలో ప్రాణాలకు తెగించి పోరాడిన కమ్యూనిస్టు పార్టీ మాత్రమే ఏకైక మైనది అని ఆయన పేర్కొన్నారు. తర్వాత జరిగినటువంటి పరిణామాలు క్రమంలో స్వతంత్రం వచ్చిన తర్వాత భగత్ సింగ్ లాంటి విప్లవకారులను ఉరితీసిన తర్వాత దేశానికి స్వతంత్ర లభించింది అది కమ్యూనిస్టు పార్టీ ఇతర ప్రజాతంత్ర శక్తుల వలన కానీ ఈరోజు భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్బదేవ్, లాంటి వారు చిన్న వయసులో ఉరి కంబాలు ఎక్కినట్లుంది చాలామంది యువకులను విప్లవకారులు ఇంక్విలాబాద్ జిందాబాద్ నినాదాలు ఇచ్చినవారందరినీ బలిగొన్న బ్రిటిషఅలాంటి గొప్ప స్వతంత్రాన్ని దేశానికి తెచ్చి పెట్టినటువంటి భారత కమ్యూనిస్టు ప్రజ సమస్యల కార్మికుల సమస్యల పైన దళితులు మైనార్టీలు గిరిజనులు అన్నివర్గాల కోసం పోరాడుతున్న టువంటి పార్టీ సిపిఐ అని పార్టీ శతక ఉత్సవాలు గ్రామ గ్రామాలలో మండలాలలో నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు కృష్ణయ్య, దాగూర్, పరుశరాములు, లక్ష్మణ్, బంగార య్య,శివుడు,రామాంజనేయులు, రామచంద్రయ్య,రాములు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అగ్రగామి..

### వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరి రమేష్ బాబు...




**కల్వకుర్తి నవంబర్ 09( ప్రజా జ్యోతి ):**సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సేవలందించడంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అగ్రభాగాన ఉందని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరి రమేష్ బాబు తెలిపారు. ఆదివారం హైదరాబాద్ నగరంలోని వనస్థలిపురం వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన డిస్టిక్ వి 102 ఏ రీజియన్ 2 శ్రీశైల భ్రమరాంబిక సేవ పురస్కార వైభవం సదస్సులో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరి రమేష్ బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంతకంటే ముందు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరు రమేష్ బాబు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి మాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఐఈసి ఆఫీసర్ దుర్గయ్య,వి 108 ఎలెక్ట్ గవర్నర్ కలిమిచర్ల రమేష్,102ఏ గవర్నర్ అల్లాడి పరమేశ్,అబ్సర్వర్ నవీన్,కొత్త మాసు రమేష్, ఉప్పల శ్రీనివాస్,రీజియన్ చైర్మన్ మద్ది శివ నాగేశ్వరరావు, వాసవి క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు,క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్నేహితుడికి ఆర్థికసాయం అందించిన పూర్వ విద్యార్థులు...




**కౌకుంట్ల, నవంబర్ 09, ప్రజా జ్యోతి** తమతో కలిసి చదువుకున్న బాల్య మిత్రుడు కష్టాల్లో ఉన్నాడని తెలిసి అండగా నిలిచారు పూర్వ విద్యార్థులు. కౌకుంట్ల మండలం, పేరూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1993-94 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు తమ తోటి వికలాంగ స్నేహితుడు కష్టాల్లో ఉన్నాడని గుర్తించి ఆర్థిక సహాయం అందించారు. పేరూరు గ్రామానికి చెందిన కే.రాజు గౌడ్ చిన్నప్పటినుండి వికలాంగుడు అయినప్పటికీ ఆత్మస్థైర్యంతో స్నేహితుల తో చదువుకునే రోజుల్లో నుండి ఆటపాటల్లో అన్నిట్లో పోటీపడేవాడు. కాలక్రమేనా చదువు పూర్తయిన తర్వాత పూర్వ విద్యార్థులందరూ వివిధ ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తూ జీవనం సాగిస్తూ దూరమయ్యారు. ఈ మధ్యకాలంలో జరుపుకున్న గెట్ టు గెదర్ కార్యక్రమం ద్వారా మళ్ళీ కలుసుకొని ఒకరికొకరు సాధకబాధ కాలు చెప్పుకుంటూ కష్టాల్లో ఉన్న తోటి స్నేహితులకు సహాయం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే రాజు గౌడ్ కు కొంత ఆర్థిక సాహాయం చేశారు. అంతేకాకుండా అదే గ్రామానికి చెందిన బాలస్వామి అనే మరో స్నేహితుడు అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలిసి తన ఇంటికి వెళ్లి పరామర్శించి మేమున్నామని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిత్రులు ప్రతాప్ రెడ్డి, వెంకటేష్, మోహన్ రావు, కృష్ణ సాగర్, శంకర్, శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్, సతీష్ సాగర్, తదితరులు ఉన్నారు.

# పాలకొండ ప్రనిల్ చందర్ సగర సంగం జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక

### మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి అవకాశం రావడం పదవి పట్ల మరింత బాధ్యతను పెంచింది... ప్రనిల్ చందర్



**జడ్చర్ల, నవంబర్ 09, ప్రజా జ్యోతి** మహబూబ్నగర్ జిల్లా సగర సంఘం అధ్యక్షుడిగా జడ్చర్లకు చెందిన పాలకొండ సాయి ప్రణీల్ చందర్ సగర రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మహబూబ్నగర్ ఏనుగొండలోని సగర భవనంలో రాష్ట్ర సగర సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశం అనంతరం ఈ ఎన్నికలు నిర్వహించ బడ్డాయి. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శిగా దేవరకద్రకు చెందిన గుంటి సత్యం సగర, కోశాధికారిగా మూసాపేటకు చెందిన మద్దిగట్ల నారాయణ సగరలను కూడా ఏకగ్రీవంగా ఎఎన్నుకున్నారు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సగరులు తమ శక్తిని చాటాలని పిలుపునిచ్చారు. మహబూబ్నగర్ జిల్లా సగరులు చైతన్యవంతులైనా, రాజకీయంగా మరియు ఆర్థికంగా వెనుకబడిన పరిస్థితుల్లో ఉన్నారని ఆయన అభిప్రాయపడ్డారు. సగరులకు రాజకీయ అవకాశాలు కల్పించే పార్టీలకే మద్దతు ఇవ్వాలని, సహకరించని పార్టీలను దూరం పెట్టాలని సూచించారు. జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన పాలకొండ ప్రణీల్ చందర్ సగర మాట్లాడుతూ, మహబూబ్నగర్ జిల్లాలోని ఎనిమిది మండలాలు, 54 గ్రామాల్లో నివసిస్తున్న సగరులను చైతన్యపరచి, వారి హక్కుల సాధన కోసం ఉద్యమం కొనసాగిస్తామని తెలిపారు. ప్రభుత్వం నుంచి రావలసిన సంక్షేమ ఫలాలు ప్రతి సగర కుటుంబానికి చేరేలా కృషి చేస్తామని, సగరుల ప్రధాన డిమాండ్ల సాధన కోసం నిరంతర పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముత్యాల హరికృష్ణ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, రాష్ట్ర కోశాధికారి వద్లకొండ కుమారస్వామి సగర, రాష్ట్ర సలహాదారులు ఆర్బీ ఆంజనేయులు సగర, రామ్ సాగర్, ట్రస్ట్ చైర్మన్ అస్కాని మారుతీ సగర, యాదాద్రి అన్నదాన సత్రం అధ్యక్షుడు కె.పి. రాములు సగర, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బంగారు నరసింహ సగర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుడ్డన్న సగర, యువజన నాయకులు చందు సగర, సవారి సత్యం సగర, మాజీ జిల్లా అధ్యక్షులు పర్వతాలు సగర, ప్రేమ్ సగర, సి.జి. గోవర్ధన్ సగర, హనుమంతు సగర, ఆంజనేయులు సగర, దేవన్న సగర, రవీందర్ సగర తదితరులు పాల్గొన్నారు.

# విద్య పై ఆసక్తి ఉన్న వారికి ఓపెన్ స్కూల్ సువర్ణ అవకాశం

### -అడ్మిషన్లను పొందినవారు తరగతులకు హాజరు కావాలి

### -ఓపెన్ స్కూల్ జాయింట్ డైరెక్టర్ సోమిరెడ్డి





**నాగర్ కర్నూల్ : నవంబర్ 09 ప్రజా జ్యోతి** విద్య పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులు,ఉద్యోగులు, గృహిణులు ఓపెన్ స్కూల్ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యావంతులు,ఓపెన్ స్కూల్ లో అడ్మిషన్ పొందిన వారు విధిగా ప్రతి రెండో శనివారం,ఆదివారం తరగతులకు హాజరు కావాలని రాష్ట్ర ఓపెన్ స్కూల్ జాయింట్ డైరెక్టర్ యం.సోమిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ పట్టణంలోని జిల్లా పరిషత్ (బాలుర) ఉన్నత పాఠశాల,జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు కొనసాగుతున్న పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్లలో బోధన ప్రక్రియలను రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ సోమిరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి,ఓపెన్ స్కూల్ బోధనా తరగతులను పరిశీలించారు. ఈ సందర్భం గా ఓపెన్ స్కూల్ సెంటర్ల యందు విద్యార్థుల నమోదు,హాజరును పరిశీలించి రెండవ శనివారం,ఆదివారాలలో నిర్వహించే తరగతులకు విద్యార్థులు అధికంగా హాజరయ్యేలా కృషి చేయాలని కో-ఆర్డినేటర్లకు సూచించారు.తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం దూర విద్యా విధానంలో 10, ఇంటర్మీడియట్ కోర్సులను విజయవంతంగా నిర్వహిస్తోందని,ఈ విద్యాపీఠం జారీ చేసే సర్టిఫికెట్లు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలతో గుర్తింపు పొంది యుండి, ఉన్నత చదువులకు మరియు ఉద్యోగాలు పొందుటకు అర్హత కలిగి ఉంటుందన్నారు. పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఆయా సెంటర్లలో ప్రణాళికా బద్ధంగా తరగతులను నిర్వహించాలని సూచించారు.నాగర్ కర్నూల్ జిల్లాలోని వివిధ మండలాల్లో 18 సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని 2025-26 విద్యా సంవత్సరానికి పదవ తరగతిలో 403 మంది విద్యార్థులు, ఇంటర్మీడియట్ లో 996 మంది విద్యార్థులు అడ్మిషన్లను పొందారని, జిల్లాలో నిర్వహిస్తున్న ఓపెన్ స్కూల్ తరగతులపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.విద్యార్థులు తరగతులకు 100% హాజరయ్యేలా కృషిచేయాలని కోఆర్డినేటర్ లను ఆదేశించారు.పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారు అన్ని పోటీ పరీక్షలు వ్రాయడానికి అర్హులని, విద్యార్థుల సౌలభ్యం కోసం ఇంగ్లీష్,తెలుగు,ఉర్దూ మాధ్యమాలలో పరీక్షలువ్రాసే అవకాశం ఉందని, చదువు మధ్యలో ఆపేసిన వారికి ఇదొక సువర్ణ అవకాశమని ఈ అవకాశాన్ని పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలన్నారు. ఆయన వెంట జిల్లా ఓపెన్ స్కూల్ కో- ఆర్డినేటర్ శివ ప్రసాద్,వివిధ సెంటర్ల అధ్యాపకులు రవి ప్రకాష్, తిరుపతయ్య, అహ్మద్,యాదగిరి,బాలరాజు ఉన్నారు.

## వైభవంగా సత్యసాయి జన్మదినోత్సవం



**నాగర్ కర్నూల్ : నవంబర్ 09ప్రజా జ్యోతి** బిజినెపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ సత్య సాయి దేవాలయంలో శ్రీ సత్యసాయి బాబా శత జయంతి జన్మదినోత్సవం సందర్భంగా ఆదివారం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం శ్రీ సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో సంకీర్తన,పతకావిష్కరణ,అనంతరం సామూహిక సత్య సాయి వ్రతాలను నిర్వహించినట్లు ఆలయ కన్వీనర్ వేణుగోపాల్ శర్మ ఆదివారం ఒప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించి సాయంత్రం ఊయల సేవను నిర్వహించారు.కార్యక్రమంలో సేవాసమితి మహిళా సభ్యులు వరమ్మ, ప్రభావతమ్మ, శ్రీలక్ష్మి, వేణుగోపాల శర్మ,జగత్ రెడ్డి,శివారెడ్డి,సుధాకర్, నర్సింహా,వెంకట్ స్వామి, ప్రవీణ్, సురేష్,ప్రమోద్, సాయి భక్తులు పాల్గొన్నారు.

## అడెపోగు చిట్టెమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన గాదెల రత్న ప్రభాకర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్.



**కొల్లాపూర్ నవంబరు 9 ప్రజా జ్యోతి.** సింగోటం గ్రామానికి చెందిన అడెపోగు చిట్టెమ్మ కొద్దిరోజుల క్రితం అకాల మరణం వారి కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న గాదెల రత్న ప్రభాకర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదెల సుధారాణి రత్న ప్రభాకర్ రెడ్డి. చనిపోయిన కుటుంబ సభ్యుల కుటుంబ జీవన ఆధార తిథి గతుల పరిస్థితి తెలుసుకొని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతూ రత్న ప్రభాకర్ రెడ్డి అనుచరునితో ఆడే పోగు చిట్టెమ్మ,భర్త. కురుమయ్యకు రత్న ప్రభాకర్ రెడ్డి ట్రస్ట్ నుండిఆర్థిక సహాయం.

## సంపు గుంతలో పడి బాలుడి మృతి

**నగర్ కర్నూల్ : నవంబర్ 09ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం పాలెంగ్రామంలోని సుబ్బయ్య కాలనీలో విషాదం చోటుచేసుకుంది.ప్రాథమిక పాఠశాల ఆవరణం ముందు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో భాగంగా తవ్విన సంపు గుంతలో పడి శశిధరన్ (3) మృతి చెందాడు.ఇటీవల కురిసిన వర్షాలకు నీరు నిండిన గుంతను కాంట్రాక్టర్ భాస్కర్ పై కప్పు వేయకుండా వదిలివేయడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు.రెండేళ్ల క్రితం తండ్రిని కోల్పోయిన బాలుడి మృతితో తల్లి కన్నీరుమున్నీరైంది.బాధితులు పోలీసులను ఆశ్రయించారు.





## అవోపా కల్వకుర్తి యూనిట్ నూతన అధ్యక్షుడిగా రాఘవేందర్



**కల్వకుర్తి నవంబర్ 09( ప్రజా జ్యోతి ):** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఆదివారం అవోపా అధ్యక్షుడు సతీష్ గుప్త అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో అవోపా కల్వకుర్తి యూనిట్ 2025-27 రెండు ఏండ్లగాను నూతన అధ్యక్షుడిగా కలిమిచర్ల రాఘవేందర్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికల ప్రక్రియకు ముఖ్యఅతిథిలుగా నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు కొందండ రాములు, జిల్లా కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించి పోటీ లేకపోవడంతో కలిమిచర్ల రాఘవేందర్ ను అవోపా కల్వకుర్తి యూనిట్ నూతన అధ్యక్షుడిగా ప్రకటించి నియామకం పత్రం అందజేశారు.నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కలిమిచర్ల రాఘవేందర్ కు జిల్లా కమిటీతో పాటు కల్వకుర్తి కమిటీ సభ్యులు పలువురు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అవోపా సంఘం జిల్లా సభ్యుడు వాస రాఘవేందర్, కల్వకుర్తి యూనిట్ ప్రధానకార్యదర్శి శోభన్ బాబు,కోశాధికారి వెంకటేశ్వర్లు,లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీధర్,ఆర్యవైశ్య సంఘం జిల్లా సభ్యుడు జగదీశ్వర్,అవోపా సభ్యులు కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి కుటుంబానికిపిఆర్ టియు సంఘం చేయూత...



**కల్వకుర్తి నవంబర్ 09( ప్రజా జ్యోతి ):** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని హరిజన వాడ ప్రాథమిక పాఠశాలలో ఊర్కొండ మండలంలోని గుండ్లగుంటపల్లి గ్రామానికి చెందిన కప్పెర జంగయ్య ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తూ ఇటీవల గుండెపోటుకు గురై మృతి చెందాడు.పిఆర్ టియు ఉపాధ్యాయ సంఘం సంక్షేమ సంస్థ నిధి నుండి ఆదివారం పిఆర్ టియు కల్వకుర్తి మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మర్యాద కృష్ణారెడ్డి,రియాజ్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు దొడ్ల సత్యనారాయణరెడ్డి,తుమ్మల సురేందర్ రెడ్డి,లతో పాటు జిల్లా మాజీ అధ్యక్షుడు రాంచందర్ రావు,లు కల్వకుర్తి పట్టణంలోని కప్పెర జంగయ్య నివాసంలో ఆయన కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ప్రభుత్వ ఉపాధ్యాయుని కుటుంబానికి పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా బాధ్యులు సాయిని శ్రీనివాస్, నంభాన్,శ్రవణ్,శంకర్,ఆనంద్, మన్సూర్,తదితరులు పాల్గొన్నారు.

## దైవభక్తితోనే ప్రతిఒక్కరికి మానసిక ప్రశాంతత...

### తెలంగాణ రాష్ట్ర విద్యా కమీషన్ సభ్యుడు చారగొండ వెంకటేష్

**కల్వకుర్తి నవంబర్ 09( ప్రజా జ్యోతి ):** దైవభక్తితోనే ప్రతిఒక్కరికి మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలంగాణ రాష్ట్ర విద్యా కమీషన్ సభ్యుడు చారగొండ వెంకటేష్ పేర్కొన్నారు.కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ నగర్ కాలనీ మదర్ షావలి దర్గాను ఆదివారం తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడు చారగొండ వెంకటేష్,నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్,కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ లతో కలిసి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు మదర్ షావలి దర్గాలో చాదర్ సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గార్మి పండుగ పురస్కరించుకొని దర్గా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడు చారగొండ వెంకటేష్,నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్,కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు షేక్ ఏజాస్, షానవాజ్ ఖాన్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ మసూద్,మైనారిటీ నాయకులు సోఫీ,ఆరిఫ్, ముక్తాధర్,ఖయ్యూం హిమాయత్,అవేజ్,జిలాని సాలం,తదితరులు పాల్గొన్నారు.

